# కొత్త పాటకి పాత శృతి

**వి. కృష్ణచైతన్య**



ఏ. పి. ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ వైపు శరవేగంతో పరుగెత్తుతోంది...!

కాని, సుమిత్ర...మనస్సు...

పద్దెనిమిది సంవత్సరాల నాటి స్మృతుల్ని తడువుతోంది...

ఆ స్మృతుల్లో తడి ఆరని తైలవర్ణ చిత్రంలా మనస్సులో నిలిచిపోయిన శరత్...

ఆ...శరత్..

అతను...ఇతనేనా...?!

సుమిత్ర అలా అనుకుంటూ ఉండగానే మళ్లీ అదే కూపేలోంచి వెళుతున్నాడు...

ఈసారి పరీక్షగా చూసింది...

ఆ నడకా...ఎత్తూ...రంగు...మొహమూ..

చివరికి ఎడమ చెవి క్రింద అంగుళం మేర నల్లని మచ్చ...

ఝల్లుమంది సుమిత్ర గుండె !!

అతను శరత్తే అని కన్‌ఫర్మ్ అయిన మరుక్షణం సుమిత్ర గుండెల్లో మంటలు...

తియ్యని స్మృతుల్ని కాల్చేస్తున్న...జ్ఞాపకాల మంటలు!!

ఇది-ఇదెలా సాధ్యం?!

గుండె వేగాన్ని కంట్రోల్ చేసుకోవడం కష్టమయిపోతోంది సుమిత్రకి...

ఆ ప్రయత్నంలోనే కిటికీలోంచి బయటకు చూస్తోంది నిశ్చలంగా...!

ఎక్స్‌క్యూజ్‌మీ...మీరు సుమిత్ర కదూ..."

ఉలిక్కిపడి ఇటు తిరిగింది

ఎదురుగా శరత్...

"అ....వును..."

అసలది అనవసరమైన మాటే....

అయినా అప్రయత్నంగా వచ్చేసిందా రెస్పాన్స్...!

వో పక్క కళ్లలో నీళ్లు నిండిపోతున్నాయ్....

"ఛీ...అసహ్యంగా ఇదేవిటీ కళ్ళలో నీళ్లూ..." అనుకుంటూ తల తిప్పేసుకుంది.

"ప్లీజ్ సుమిత్రా! వొక్కసారిలా వస్తావా...?"

అప్పటికే పక్కసీటు కపుల్‌కి క్యూరియాసిటీ పెరిగిపోయింది. అయినాసరే... అప్పటికీ మౌనంగా-కదలకుండా అలాగే కూర్చునిపోయింది సుమిత్ర.

"ప్లీజ్ సుమిత్రా..."

ఇక బాగోదనుకుందేమో సీటు మీద నుంచి లేసొచ్చి అతని వెంట నడిచింది.

రెండు కూపేలు దాటగానే అక్కడ తలుపు...

కొంత ఖాళీ ఉంది...మాట్లాడుకోవచ్చు!

"ఎన్నేళ్ల తర్వాత...?! ఇంతకాలం ఏమయిపోయావ్ సుమిత్రా...?"

విసురుగా తల తిప్పి శరత్ వైపు చూసింది...

అలా చూడటంలో వేడి మాత్ర

మేకాదు, నిప్పులురాల్తున్నా ఏమో అన్నట్టుందా చూపు.

అసలు ఆ ప్రశ్న శరత్ కాదు..

సుమిత్ర వెయ్యాల్సింది.

కాని అలా, అంత సౌమ్యంగా కాదు.

"ఇంకా బ్రతికే ఉన్నావట్రా. అని..."

అయినా తనను తాను కంట్రోల్ చేసుకుంటూనే...

"నేనా. .. నువ్వా" అంది.

"నిజమే సుమిత్రా! నేను పాపాత్ముడిని నాకే శిక్ష విధించినా తక్కువే కాదనను, కాని సుమిత్రా... మోసగాడిని మాత్రం కాదు."

శరత్ కళ్ళల్లో వల్చని కన్నీటి పొర.

"సుమిత్రా! ఇంటి నుంచి ఆ టెలిగ్రాం రాగానే ఇంటికెళ్లానా వెళ్లగానే మన ప్రేమ విషయమూ పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం అని అన్నీ చెప్పాను. మామూలే సెంటిమెంట్లూ కన్నీటి కథలు అన్నీ నామీద దాడి చేసాయి. అయినా చలించలేదు నేను."

కాని నామీదే పంచప్రాణాలు పెట్టుకుని నెత్తుర్ని చెమటోడ్చి శ్రమించి చదివించారు నన్ను...! వాళ్ళకు నేను నా బంగారు భవిష్యత్ ఎంత అవసరమో నిప్పుల్ని నీళ్లతో కడుక్కునే ఆచారాలు సంప్రదాయాలు అంతే ముఖ్యం ... గట్టిగా చెప్పారు. కాదు దాదాపు ఫైనల్ వార్నింగ్ లాంటిదే ఇచ్చారు. నువ్వాకులంగాని అమ్మాయిని పెళ్లిచేసుకున్నావంటే మరుక్షణం మేమిద్దరం నిప్పంటించుకొని ఛస్తాం అని.

అది మూర్ఖత్వమే. ఛాదస్తమే. కాదనను.

ఆ క్షణంలో వాటికి లొంగిపోక తప్పలేదు. అనేసి మరో పెళ్లి కూడా చేసుకోలేదు సుమిత్రా!....

ఒక్కక్షణం ఆగి మళ్లీ చెబుతూ ..

"అప్పటి నుండీ నీ జ్ఞాపకాల్ని అనుభూతుల శ్వాసగా చేసుకొని ఒంటరిగా బ్రతుకుతున్నాను...

అసమర్థుణ్ణి కాదనను కాని నమ్మకద్రోహిని మాత్రం కాను. ఆ పరిస్థితులు నన్నిలాచేసాయి. మనం కలిసి దిగిన ఫొటోలు ఎప్పుడూ నా వెంట పెట్టలేనూ-మనం కన్న రంగు రంగుల కలల్ని గుండెల్లో పెట్టుకొని ఫిజికల్‌గా మనం కలిసి బ్రతకలేకపోయాం. అనే ఓటమి లాంటి ఫీలింగ్‌ని .. ఇలా గెలుస్తూంటాను సుమిత్రా...!"

అతను చెబుతున్న దానిని అపనమ్మ



కంగా చూస్తూ వింటోంది.

"ఏం సుమిత్రా నామీద నమ్మకం. కలగడంలేదా? రా... ఒక్కసారి రా .. నా సూట్ కేస్ చూద్దువుగాని నీ ఫోటోలు నాకెంత సజీవ సహచర్యాన్నిస్తుంటాయో నా డైరీలో నీ పేరు ఎన్నివేలసార్లు రాసుకొని తృప్తిపడతానో.

నీ నమ్మకంవల్ల నేను కొత్తగా పొందేదేమీలేదుగాని దురదృష్టానికి అసలు భాష్యం నా బ్రతుకేనేమో అని మరోసారి నిశ్చయించుకుంటాను" అని చటుక్కున తల తిప్పి బయటకు చూస్తున్నాడు శరత్.

పక్కనుంచి అతని చెంపలపై... కళ్లలోంచి జారుతూన్న రెండు కన్నీటి బిందువులు కనిపిస్తున్నాయ్...సుమిత్రకి!

అడతనవు సున్నితపు గుండె కరగసాగింది.

"సుమిత్రా! నా కోసం ఎన్నో కష్టాల కోర్చి బ్రతికిన వాళ్ల కోరిక తీర్చడం కోసం మన ప్రేమను దూరం చేసుకున్నాను. నా మనస్సు ఇంకొకర్తో జీవితానికి అంగీకరించలేదు...ఇలాగే మిగిలిపోయాను...!"

"... ... ..."

"నీ గ్రాడ్యుయేషన్ అయిపోగానే హాయిగా పెళ్ళి చేసుకుని...వొకరి కౌగిలిలో వొకరు వొదిగిపోయి...

గగనాధారాలు భారంగా వొంగి పృధ్వి నుదుట ప్రేమతో ముద్దాడే-

అద్భుత దృశ్యం...

క్షితిజరేఖ వొడిలోంచి నులివెచ్చని అరుణకాంతులతో, ఎదిగివచ్చె సూర్యబింబాన్ని...

నీలిమ పరుచుకున్న జలాల చెలాంచలాల మీద పరువెత్తే పక్షుల పంక్తుల్నీ...

యమునవస్త్రపు మాటున జారిపోయే సాంధ్య గీతిని...

నెమ్మదిగా వొత్తిగిల్లె చంద్రకాంత చయనికవి...

వెన్నెల స్నిగ్ధతతని...కళ్లనిండా చూసుకుని, గుండెల్నిండా నింపుకుందాం అనుకున్న మన కోరికలేమైపోయాయో...

ఆశలేమైపోయాయో...ఇలా... ఎడారి పూలలా..."

కలలో పలవరిస్తోన్నట్లు మాట్లాడుతున్న శరత్ చటుక్కున ఒక్క క్షణం ఆగి-

"అవును సుమిత్రా! నా విషయం వొదిలెయ్యి, నువ్వు పెళ్లి చేసుకు ని సుఖంగా ఉన్నావ్ కదూ..?" అన్నాడామె వైపు చూస్తూ.

## కొత్తపాటకిపాతశ్రుతి

తల తిప్పేసుకుంది సుమిత్ర...

పెదవి కదిపితే, గుండెపగిలి కన్నీరొలికిపోతుందేమో అన్నట్లు కళ్లనిండా కన్నీళ్లు!

హు ఏం చెప్పను శరత్...అణువణువు నీకే అర్పించి.. మనసా వాచా, కర్మణ, నిన్నే కోరుకుని ..మన ప్రేమకీ అన్యాయం జరిగిందని-అంత సులువుగా ఇంకెవర్ని చేసుకోమంటావ్...

వూహూ...అదీజన్మకి నాతో కాని పని!...మూగగా రోదిస్తోంది సుమిత్ర మనస్సు.

"చెప్పవేం సుమిత్రా...!"

అప్పుడు తిరిగింది సుమిత్ర శరత్ వైపు ..

కరిగిపోతూన్న మంచుబొమ్మలా. .అవిరామంగా కారుతోన్న కన్నీళ్లు...

అదుర్తోన్న పెదవలు .

మెడలో సన్నపాటి బంగారు చైను, కాళీగా ఉన్న కాళ్లవేళ్లు...

"మై...గాడ్ నువ్వు పెళ్లే చేసుకోలేదా...?"

మౌనంగా కళ్లుదించుకుంది సుమిత్ర.

## ముఖేష్‌ఖన్నాకు తృప్తినిచ్చే పాత్ర

ముఖేష్‌కన్నాకు తానుమెచ్చిన, తనకు నచ్చిన పాత్ర భీష్ముడి పాత్ర. టి వి మహాభారత్‌లో ఈ పాత్ర ద్వారా అందరి మన్ననలు పొందిన ముఖేష్‌కు 'భీష్మ ప్రతిజ్ఞ' అనే చిత్రంలో టైటిల్ పాత్ర లభించిందట. 70 ఎం.ఎం.లో తయారయ్యే ఈ చిత్రం తప్పనిసరిగా విజయవంతం అవుతుందనడంలో సందేహం లేదు. కారణం ఆ పాత్రలో ముఖేష్ జీవిస్తాడు, ప్రేక్షకులను రంజింపచేస్తాడు. ఈ చిత్రంలోనే కాకుండా సౌదాగర్, తహల్కా చిత్రాల్లో మంచి పాత్రలు లభించాయుట ముఖేష్ ఖన్నాకు. ఎంత మంచిపాత్ర లభించినా అది భీష్మడి పాత్రముందు తీసికట్టే!

"సుమిత్రా! నేను మీ ఊర్నించి వెళ్లిపోయాక, అదీ నిన్ను పొందడం అసాధ్యం-అని తెలిశాక, ఇంట్లోనే కాదు, ఈ దేశంలోనే ఉండబుద్ధి కాలేదు గల్ఫ్ కంట్రీస్‌లో జాబ్ వస్తే వెళ్లిపోయాను. ? అక్కడ కాస్త సెటిల్ అయ్యాక చేసిన మొదటి పని ఈ విషయాలన్నీ వివరంగా లెటర్ రాయడం.

నీ నుంచి మొదటి లెటర్‌కే కాదు, ఆ తర్వాత నేను రాసిన ఏ లెటర్‌కీ సమాధానమే లేదు. చివరి ప్రయత్నంగా మా ఫ్రెండ్‌కి రాస్తే తెలిసింది, మీ నాన్నగారు వాలెంటరీ రిటైర్మెంట్ తీసుకుని వెళ్లిపోయారని ఏం చెయ్యాలో తెలీలేదు అలాంటిది ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాతిలా ఇది కలకాదు కదా ..?!"

సంబరంగా తన తాను గిల్లుకుని చిన్నపిల్లాడిలా ఉప్పొంగిపడ్తోన్న శరత్‌ని చూస్తోంటే, సుమిత్రకి

[illegible] కాదు అసలేమీ మారని అబ్బాయి అనుకుంది. వెన్వెంటనే నవ్వొచ్చింది, శరత్‌ని 'అబ్బాయి' అనుకుంటోంటే. .

నలభై ఏళ్లుంటాయి. అయితేనేం చెక్కు చెదరని ఉంగరాల క్రాఫు, ఇంకాస్త రంగొచ్చి, మరింత అందంగా వయస్సు తెచ్చిన హుందాతనంతో చూడాలనిపించేలాంటి ఫిజిక్‌తో మరి-మరీ చూడబుద్దేస్తోంది సుమిత్రకి!

అతన్ని గమనిస్తోన్న సుమిత్ర చెంపల్లోకి .చిలిపి సిగ్గు తెమ్మెర జర- జరాపాకి సిగ్గుతో ముంచెత్తిందామెని!

"అయితే ఇప్పుడు ఢిల్లీ ఎందుకెళుతున్నావ్ సుమిత్రా. ?"

అదే పిలుపు..

ఇంట్లో-బయటా అందరూ సుమీ అని పిలిచేవారు, కేవలం శరత్ మినహా...

"అలాగే పిలవకుండా పేరంతా పెట్టి పిలుస్తావేం" అనేది తను.

వూహూ...నాకు 'సుమిత్రా' అని పిలిస్తేనే అదేదిటో హాయి, కోరిక తీరని ఫీలింగ్. .నేనిలానే పిలుస్తాను మొండిగా అనేవాడు శరత్.

"ఏయ్.. ఏమిటాలోచిస్తున్నావ్...?!"

"ఆ. .' త్రుళ్లిపడింది సుమిత్ర.

"ఢిల్లీ ఎందుకు వెళుతున్నావ్..." వత్తి మరీ పలుకుతూ అడుగుతున్నాడు శరత్.

"అక్కడ కెమికల్ బై ప్రొడక్ట్ యూనిట్‌లో జూనియర్ రీసెర్చ్ ఆఫీస



## పార్టీలు మారిన బబ్బర్- శత్రు

ప్రధాని వి పి సింగ్ మద్దతుదారులుగా వున్న రాజ్‌బబ్బర్, శత్రుఘన్ సిన్హాలు యిప్పుడు వేరైపోయారు శత్రు బి.జె పి లో లో చేరిపోగా, బబ్బర్ దేవీలాల్ వైపు చేరిపోయాడట వీరు ఎందుకు పార్టీలు మార్చుకున్నారో ఎవ్వరికీ అంతు చిక్కటం లేదు ఆ మాత్రం ... రాజకీయం తెలిసినవాళ్ళు ఈ మాత్రం సాహసం చేశారంటే ఆశ్చర్యమేముంది!

ర్ని..."

ఊహాలల్లుకుంటూ, కోరికలు పెంచుకుంటూ నీతో తిరిగిన ప్రదేశాలు... నీతో కలిసి చూసిన మనుష్యుల మధ్య బ్రతకలేక, ఇంత దూరం వచ్చేసి ఇక్కడ - ఒంటరిగా ఉంటున్నాను నేస్తం.

నువ్వు నవ్వుకుంటావేమో చెబితే... ఎంత వెర్రిదీ సుమిత్ర అని...

నా దృష్టిలో గంట క్రితం వరకు శరత్, ప్రేమించి మోసం చేసిన మోస గాడు. అయినా సరే...

అప్పటి భావోద్వేగాల్నీ...మనస్సుని అనుభూతి నయాగారాలో ముంచెత్తిన-ఆ ప్రేమావేశాల్నీ. . అబద్ధం అనుకోబు ద్దెయ్యదు నాకు. అందుకే అనుభూత్నే స్మృతులుగా ..స్మృతుల్నే అనుభూతులుగా గుండెల్లో దాచుకుని పలకరించుకుంటాను.

"ఏమిటి సుమిత్రా వరాకు...?"

మళ్ళీ స్పృహలోకొచ్చింది.

"నేనూ ఢిల్లీ వస్తున్నాను... బహుశ అదృష్టమంటే ఇదేనేమో... హఠాత్తుగా ఇండియా రావడమూ, అంతే హఠాత్తుగా ఢిల్లీ ప్రయాణమూ- ఫ్లైట్ టికెట్ దొర కక పోవడమూ ... ఈ ట్రెయిన్‌లో రావడమూ... అన్నిటి కంటే అదృష్టం నువ్వూ ఇదే ట్రైన్‌లో ప్రయాణం చెయ్యడమూ - అద్భుతమూ, అదృష్టము అంటే అదే కదూ... ?!"

శరత్ కళ్ళు మిలమిల మెరుస్తు న్నాయ్...! ట్రెయిన్ ఢిల్లీకి దగ్గరగా వచ్చేసింది

డ్రింక్స్ తెమ్మని చెప్పాడు శరత్, కోచ్ అటెండెంట్‌కి- ఐదు నిముషాల్లో తెచ్చిచ్చిన 'మజాని' స్ట్రా తీసేసి మెల్లగా తాగుతోంది సుమిత్ర....

పెదవుల కంటుకుంటుందేమో.... కూల్‌డ్రింక్ తడి....

తడి తడి పెదవులు అస్తమిస్తోన్న సూర్యకిరణాల మెరుపుకి- తళుక్కుమంటు న్నాయ్. డ్రింక్ తాగడం ఆపేసి అలాగే చూస్తున్నాడు శరత్. ...

"ఏం త్రాగవేం....?!"

"వూహూ.... ఆ అమృతధరాల మెరుపు చూడు...!"

"ఎక్కడ....?!" పక్కలకి చూస్తూ అంది.

"నీ పెదవుల మెరుపు... నా కంటి పాపలో కనిపించడంలేదూ...?!"

చప్పున కళ్ళు వాల్చేసుకుంది సుమిత్ర. సుమిత్రా! సంవత్సరాలు కాదు, యుగాల శుషుప్తిని చీల్చుకుని మన ప్రేమ భావం నన్ను మేల్కొలుపుతోంది...

నువ్వు... నువ్వుగా....

నీ సోయగపు కనురెప్పలు వాల్చినా...

అమృతపు అధరాలు కదిల్చినా, నన్ను నేను కంట్రోలు చేసుకోవడం కష్టం అయి పోతోంది-

శరత్ మాటలకి మరింత సిగ్గుపడిపో యింది సుమిత్ర.

తియ్యని పులకింతకి లోనయిపోతోంది సుమిత్ర మనస్సూ... తనవ్వూనూ...! అన్నిటి కంటే తనని వో అద్భుతమైన భావల్లో ముంచెత్తుతున్నది శరత్ ఇంకా పెళ్ళి చేసుకోలేదనే విషయం....

తన కోసమే అతనలా ఉండిపోయా డన్న నిజం!!

స్టేషన్ అవుటర్‌లో సిగ్నల్ కోసం కూత పెడుతోంది రైలు...

"అరె ఢిల్లీ వచ్చేసిందే... వంద కిలో మీటర్ల దూరం లిప్తపాటు కాలంలా కరిగిపోయింది... ఇదే కదూ ప్రేమలో మహత్తు....?!"

"మరి వెళ్తాను...." కదలబోయింది సుమిత్ర.

"మరి నేనూ...?!" చప్పున సుమిత్ర చెయ్యి పట్టుకున్నాడు శరత్....

అప్పటికే లగేజీలు తలుపు వైపు తెచ్చుకుంటున్నారు ప్రయాణీకులు!

" మీరు.....?!" విచలితలా చూసిం దతని వైపు.

"హోటల్లో వుండాలనేది మా నాన్న ప్రోగ్రాం. కానీ... ఇదే ఢిల్లీలో, వొక నాక ఇంట్లో, వో గదిలో ఒంటరిగా నా ప్రేయసి పడుకునుంటుందనే ... మనస్సులో మెదుల్తూ, నేనూ ఎవరూ తోడు లేకుండా రిగా హోటల్ గదిలో అదెంత స్టార్ హోటల్ అయినా ఎలా ఉండగలననుకు న్నావ్ సుమిత్రా ....?!"

ఆ చూపూ ....

దాంట్లో మత్తూ.... చిలిపితనమూ అభ్యర్ధనా... కోరికా.. ఇవన్నీ ఒకే కాలంలో ఎదుటి మనిషిపై ఎగిరొచ్చేటట్లు మహత్తుంది ఆ చూపులో!

"క్షమించాలి మిమ్మల్ని నాతో కూడా తీసుకెళ్లాలనే విషయాన్నే మర్చి పోయానీ సందట్లో . యువ్వార్ మోస్ట్ వెల్కం!"

రైలు ఫ్లాట్‌ఫాంపై వచ్చాగింది

ఐదు నిముషాల్లో స్టేషన్ బయట కొచ్చి టాక్సీ చేసుకుని సుమిత్ర క్వార్ట ర్‌కెళ్ళారు.

ఎన్ని... ఎన్నని కబుర్లు....

చిలిపి నవ్వులు... కవ్వింతలు ఎగసి- ఎగసిపడే కోరికల కెరటాలు. సుమిత్రకి ఆశ్చర్యంగా ఉంది. అతనిపై తనేర్పరుచుకున్న ద్వేషం- కోపం- ఏమ యిపోయాయి?

రాత్రి బాల్కని కేన్ ఉయ్యాల్లో కూచుని, సుమిత్రని వళ్ళోకి లాక్కుని. ఆకాశం నిండా మిలమిలా మెరుస్తోన్న

చుక్కల్ని.

"సుమిత్రా! ఈ నేల-నీలిఆకా శాన్నీ.. మిల-మిలా మెరుస్తోన్న చుక్కల్నీ చూస్తోంటే ఇవ్వాళ హాయిగానే కాదు ప్రపంచంలోని సుఖం, సంతోషం అంతా దోసిళ్ళతో పట్టి తెచ్చిస్తున్నట్టుంది. కాని....

ఎక్కడో కాని దేశంలో స్కై స్క్రైపర్‌లో, నాకిచ్చిన ఫ్లాట్ బాల్కనిలోకొచ్చి వొంట రిగా రాత్రిళ్ళు ఆకాశాన్నీ, ఇలాగే మెరసే చుక్కల్నీ చూస్తుంటే ఎంత దిగులుగా ఉండేదో- అంతకు మించిన కోపంగానూ, అసూయగానూ ఉండేది.

ఈ బ్లడీ చుక్కలూ, ఆకాశం, నేను చూడలేకపోతున్న నా సుమిత్రని ఎక్కడున్నా చూస్తుంటాయ్ కదా అనే ఫీలింగ్ నన్ను వెర్రివాడిని చేస్తుండేది తెలుసా...?!"

కదిలిపోయింది సుమిత్ర- అతని భావు కత్వానికి. భావోద్వేగానికి! అతని మెడ చుట్టూ వేసిన తన చేతుల్తో శరత్ తలని తనపైకి లాక్కుని ముద్దుల్తో ముంచె త్తింది... .!

ఈ ప్రేమ దేవుళ్లేనా తను అస హ్యించుకుంది. ద్వేషించిందీ అను కుంటూ!!

మగాడికి . .

అందునా శరత్‌లాంటి మగాడికి ఆ కదలిక చాలు....

సుమిత్రని చేతుల్లో ఎత్తుకుని, మెల్లగా పడగ్గదిలోకి తీసుకెళ్ళాడు. ఆ రాత్రి అన్ని గంటలూ, గంటల్లాకాదు, నిముషాల్లా.

## కొత్తపాటకిపాతశృతి

చిప్పల్లా కరిగిపోయు ..!

ఎన్నేళ్ళ తర్వాతో తను మ..స్పై నట్టు... .

కాదు.. అసలు సుమిత్రే నవ్వునిపిం చిందామెకి!

"సుమిత్రా! ..ం పట్టింపులో ఎన్ని క్కార్కాని ఇప్పటిదాకా జీవితాన్ని వ్యర్థం చేసుకున్నాను- ఫ్రమ్ ఇక నుంచి అలా కాదు. మనిద్దరం కలిసి బ్రతుకుదాం నువ్వెక్కడా- నేనక్కడా ఎందుకు? ఐ విల్ స్టార్ట్ ఎనీ ఇండస్ట్రీ హియర్.! ఒక్కసారి- వెళ్ళి, కంపెనీలో మనీ మాటర్స్, మిగతా అకౌంట్స్ అన్నీ ఫైనలైజ్ చేసుకుని వచ్చేస్తాను హాయిగా బ్రతికేద్దాం ఇక్కడ."

మళ్ళీ సుమిత్రని కౌగిలితో చుట్టేస్తూ ఆక్రమించుకుంటూ మత్తుగా చెబుతు న్నాడు శరత్.

"ఇలాంటి అదృష్టం అనేది నా జీవితంలో వొకటుందని మర్చిపోయాను శరత్తూ.. !"

శరత్ ముద్దులకి తమకంగా కళ్ళు మూసుకుంటూ అంది సుమిత్ర.

"నేనూ అదే అనుకున్నాను సుమిత్రా! కాని, ఇది 100 పర్సెంట్ నిజం.."

శరత్‌లోని 'కోరిక' గుర్రం రెక్కలు విప్పుకుని సుఖాల గగన విహారం చేస్తోంది అలా. .

మూడురోజులూ, క్షణాల్లా గడచిపో యాయి. సుమిత్ర సెలవు పెట్టేసింది పగలు కొన్ని గంటలు ఆఫీసు పని చూసు కుని వచ్చేవాడు శరత్ ఆవేళ శరత్ వెళ్ళిపోతున్నాడు దిగులు- దిగులుగా ఉంది సుమిత్రకి.

"ఎంత జస్ట్ పదిహేనిరవై రోజుల్లో వచ్చెయ్యనూ.." అంటూ గబుక్కున సుమిత్రని దగ్గరికి లాక్కుని గట్టిగా ముద్దులు పెట్టుకున్నాడు.

అతని బ్రీఫ్‌కేస్ సర్దుతోంది సుమిత్ర..

దాంట్లో కాస్తపాతబడిన డైరీ కనిపిం చింది.

దాన్ని చేతుల్లోకి తీసుకోగానే.....

"సుమిత్రా! నువ్వు జ్ఞాపకం వచ్చిన మరుక్షణం ఏం చేస్తానో తెలుసా.... అది రాత్రైనా పగలైనా.. వందలసార్లు నీ పేరు నా డైరీలో రాసుకుంటాను. అదో తృప్తి... మన మధ్య అగాధంలాటి అంతరం దగ్గరైన అనుభూతి కలుగుతుంది నాకు.." అన్న శరత్ మాటలు జ్ఞాపకం వచ్చాయి

"సుమిత్రా... బ్రౌన్ కలర్ టై ఇవ్వు." అంటూ శరత్ వచ్చాడు.


సుమిత్ర ఆరాధనగా డైరీ వైపు చూడటం. అది సుమిత్ర చేతిలో ఉండటం చూశాడు శరత్.

"ఓహ్.. ఇదే డైరీ, నా ప్రాణాల్ని కాపాడిన ప్రాణ రహస్యం.

నువ్వెన్నివేలరూపాల్లో వున్నవోదాంట్లో శరత్ ఎదురుగా.

తను రాసిన తన ప్రేరుల్ని చూసు కోవలంటే సిగ్గేసింది.

సుమిత్రకి!



# పాఠకులే సెక్స్ కథలుకావాలంటున్నారా?

పాఠకప్రపంచంలో ప్రతి పాఠకుడ్ని తక్కువ కనుగొనుటకు. అనేక రకరకాల కుట్రలు, కుతంత్రాలు పన్నడంకాదని, వారి ఆలోచనల లయకు సమాజం స్మృతులు కలిపి, అ



## అన్నీ చదువుతారు

న్నీ చదవాలని ఆశించక పోయినా కనీసం చదివిన వాటిలో మంచిని గ్రహించి దురభిప్రాయాలను దూరముంచుతూ వున్న జ్ఞానంతో పాటు, లేని జ్ఞానంకోసం తాపత్రయం చెందటం తప్ప రుస, రుసలాడే కామాక్షరాల్లో పూర్తిగా పాఠకులు జీవించటం లేదని నా ఊహ.

– నాదెళ్ల వెంకటాచలపతి (కదిరి)

## నిరాధారం

ఈ ఆరోపణ పూర్తిగా నిరాధారం అనడానికి కారణం యిప్పుడు వస్తున్న పరిశోధనాత్మక రచనలే. సెక్స్ కథలను గురించి సంపాదకులను ప్రశ్నిస్తే పాఠకులు అవే కోరుతున్నారనటం, పాఠకులను ప్రశ్నిస్తే వారు ప్రచురిస్తున్నారు గాబట్టి మేము చదువుతున్నామని చెబుతారు. జాగ్రత్తగా ఆలోచిస్తే తరాలలోని అంతరాలే యిందుకు కారణం కావచ్చు. ఏదిఏమైనా శృంగార రచనలు వెలుగు చూడటానికి, సెక్స్ రచయితలు నిలబడటానికి కారణం పాఠక "మేధావులే"కదా!

-షేక్ బాబ్జీ, (మార్టూరు)

## అన్ని కథలపట్ల ఉత్సుకత

చక్కటి సాహిత్యంతో చక్కటి కథా సంవిధానం కలిగి పాఠకుల్లో ఉత్సుకతనీ, ఆసక్తినీ, ముందేమవుతుందా అన్న ఉద్వేగాన్నీ కలిగించే ఎన్నో



కథలు ఆదరింపబడ్డాయి. ఆదరించబడుతున్నాయి. ఆదరిస్తారు. ఇది నిజం! కాని ఇటీవల కాలంలో ఆధునికత్వం పేరుతో కథల్లో 'శృంగారం' పాలు (సెక్సు) ఎక్కువవుతోంది! దీనివల్ల యువతరం అపమార్గం పడ్తారు. దీన్ని రచయిత(త్రు)లు, ముద్రాపకులు, సంపాదకులు గుర్తించాలి.

-సి. రవితేజస్వి, (చింతలూరు)

"ఏ పత్రికలు చూసినా ఏమున్నది గర్వకారణము- అన్ని పత్రికలు సమస్తం సెక్స్ కథల వొరవడులు!" అన్నట్లుగా వుంది నేటి పత్రికల స్థితి.

కొన్నింటిలోనైనా "సెక్స్" గురించి, కథలోనే కాక



## అర్థంలేని మాట!

రకరకాల ఫీచర్స్‌తో ప్రాణాలు తీస్తున్నారు.

పాఠకులు సెక్సు కథలు తప్ప యింకేమి చదవట్లేదా? అన్న ఆరోపణకి అసలు అర్థం లేదు. ప్రపంచంలో అందరూ పువ్వునే యిష్టపడతారని చెప్పలేము. కాయని కోరుకునే వారు ఎందరో? అట్లాగే అందరూ సెక్స్ కథలనే చదువుతారు! అనుకుంటే పొరపాటే! అలాగే ఎవరూ సెక్స్ కథలని చదవరు అనుకుంటే తొందరపాటే!

ఏనాడైతే రచయితలు- మానవుడికి ఆలోచనాత్మకంగా ఆనందదాయకంగా, సృజనాత్మకంగా వుండే రచనలు వేయగల్గుతారో ఆనాడే పాఠకుడికి ప్రయోజనదాయకంగా వుంటుంది.

– మున్నంగి కరణ్మయి (తాడేపల్లి)

అయినా...

ఆ కళ్ళు చెప్పవూ అతని గుండెల్లో తనపై ఎంత ప్రేముందో....."

ఈ నమ్మకాలు....

ఈ జాలి గుండెలు...

ఈ సున్నితపు మనస్సులే కదూ.....

మగవాడి నయవంచన క్రింద నలిగి-నలిబిలి అయి జీవితాన్ని సర్వనాశనం చేసుకునే అమాయకపు అబలా శలభాలు....!!

పాపం.....

ఎంత నమ్మకం సుమిత్రకి....

ఆ డైరీలో తన పేరు వేల సంఖ్యలో కాదు, లక్షల సంఖ్యల్లో రాసి ఉంటుందని. కాని అది వోపెన్ చేసి చూస్తే.... తెలిసిపోయేది- దాంట్లో ఉన్నది తన పేరు కాదనీ.....

మిసెస్ దేవి పేర చేసిన లక్షలాది రూపాయల ఇన్స్యూరెన్సు పాలసీ వివరాలు... కంపెనీ షేర్స్... బోనస్సులూ... డివిడెండుల వివరాలు...

పిల్లల పేరు మీద చేసిన లక్షల ఫిక్సుడు డిపాజిట్స్... ఇంట్రస్టులకు సంబంధించిన అకౌంటులని....

వీళ్ళంతా శరత్ భార్య, పిల్లలని!!

ఆయన తనలా ప్రేమ కోసం పరితపిస్తూ అవివాహితుడిగా మిగిలిపోలేదని... లక్షల రూపాయల కట్నం కోసం.....

లక్ష్మీదేవిని పెళ్ళి చేసుకుని....హాయిగా స్టేట్స్‌లో కాలం గడుపుతున్నాడనీ... తనని.... వొంటరిగా కాంపుల కెళ్ళిన ప్పుడు.....

సరదాగా కబుర్లు చెప్పి... సుఖాన్నిచ్చే 'కాల్ గర్ల్'లా ఈ మూడు రోజులూ వాడుకున్నాడని సుమిత్రకి తెలిస్తే ఏమయిపోతుందో....?!

ఇరవై ఏళ్ళ అమ్మాయిగా మొదటి సారి కాదు....

ముప్పై ఐదేళ్లున్న రిసెర్చ్ ఆఫీసర్‌గా... రెండోసారి ఘోరంగా మోసపోయింది! ఒకప్పటి ఇరవై ఏళ్ళ అమాయకపు సుమిత్రకీ-

ముప్పై ఐదేళ్ళ రిసెర్చ్ ఆఫీసర్‌కీ తేడా లేదు....ఇలా మగాణ్ణి నమ్మి మోసపోవడంలో...! ఏం చెప్పినా నమ్మి ప్రేమించిన ఆడదాని జీవితంతో మగవాడి మోసపు 'ఆట' పాతదేగా....?!

జీవితాన్ని భద్రంగా, అపురూపంగా కాపాడుకోవడానికి....

అనుభూతులు, భావోద్వేగాలు... విజ్ఞానాలే కాదు.....

'వివేకమూ' కావాలి!!